పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : మాజీ సర్పంచ్‌లు

నేరేడుచర్లలో అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

హుజూర్‌నగర్‌లో

తుంగతుర్తి లో..

నేరేడుచర్ల, నవంబర్ 4 : గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు వెలుతున్న మాజీ సర్పంచ్‌లను నేరేడుచర్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం జిల్లా నాయకుడు పల్లెపంగు నాగరాజు మాట్లాడుతూ సొంత డబ్బులతో గ్రామాలలో అభివృద్ధి పనులకు చేపట్టి, అప్పుల పాలయ్యామని, బిల్లులు రాక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అరెస్టు అయిన వారిలో సుంకర శ్రీరాంమూర్తి, వేము అనంత రెడ్డి, షేక్. హుస్సేన్, బానోతు నాగు తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : హైదరాబాద్ లో ధర్నాకు వెలుతున్న మాజీ సర్పంచ్‌ను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు సైదయ్య, సైదులు,అన్నెంకొండారెడ్డి,అలీ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

తుంగతుర్తి : పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు లకావత్ యాకునాయక్, గుగులోతు వీరోజీ, వెలుగు వెంకన్న, కేలోతు శంకర్ నాయక్ తదితరులున్నారు.

నాగారం : పెండింగ్ బిల్లులకోసం హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు వెలుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు , అడ్డుకొని అరెస్టు చేశారు. పోలీసులు ముందుస్తుగా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు యారాల నర్సింహ్మారెడ్డి, వేల్పుల సాలయ్య, కుంట్లపల్లి సుధాకర్, షేక్ నాగుల్‌మీరా ఉన్నారు.

సూర్యాపేట : మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులకోసం చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు.చలో హైదరాబాదు కార్యక్రమం ద్వారా జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన శాంతియుత నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచులను ముందస్తుగా రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన మాజీ సర్పంచ్‌ల్లో మెట్టు వినోద్ ఉన్నారు. పెన్‌పహాడ్: మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్ ధర్నాకు వెలుతుండగా సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బొల్లక బబ్బయ్య, నెమ్మాది నగేష్, కొండేటి సుధాకర్, రమేష్, బండి రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : మాజీ సర్పంచ్‌లను పోలీసులు మందస్తు అరెస్టు చేశారు. అరెస్టుయిన వారిలో మాజీ సర్పంచ్‌లు కర్ణాకర్ ,ఎర్రశోభ, శ్రీనునాయక్ ,రవినాయక్, దేవా నాయక్ ,మోహన్‌బాబు, రవి, ఆకుల వీరయ్య ఉన్నారు. వీరికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, దూపటి రవిందర్, కందుకూరి బాబు, యాకూబ్ సంఘీభావం తెలిపారు.

వేసవిలో ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలి

- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.

కోదాడ, నవంబరు 4: వేసవిలో ఎత్తిపోతల పథకాలు పూర్తిచేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని పెంచాలని, బిట్టేతండా లిఫ్టు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలన్నారు. పాలేరు వాగుపై లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరించాలన్నారు. ఎత్తిపోతల పథకాలు సామర్థ్యం పెంచిన చోట అదనపు పైపులైన్‌తోపాటు పంపుహౌస్‌ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కాల్వల లైనింగ్ అంచనాలు తక్షణమే రూపొందించాలన్నారు. నిర్మాణ పనులు సాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని హుజూర్‌నగర్, కోదాడ నీటిపారుదల కార్యాలయాల నిర్మాణం చేపట్టాలన్నారు. కోదాడ నుంచి అనంతగిరి రహదారి విస్తర్ణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో వివిధశాఖల అధికారులు,నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు 20వేల కోట్లు

సూర్యాపేట టౌన్: రాష్ట్రంలో ధాన్యం రికార్డు స్థాయిలో దిగుబడి రానుందని, ధాన్యం కొనుగోలుకు 20వేల కోట్లను ప్రభుత్వం సిద్ధం చేసిందని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,500ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సన్నా ధాన్యానికి రూ. 500 ల బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో 2.20కోట్ల లబ్ధి దారులకు ఉచిత బియ్యం ఇవ్వడానికి బియ్యం నాణ్యత పెంచామన్నారు. సంక్రాంతి తరువాత సన్నబియ్యం పంపిణీ చేస్తామని దీని కోసం సన్నబియ్యాన్ని సేకరిస్తున్నామని, ఈ సమావేశంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు ఎస్పీలు నాగేశ్వర్రావు, జనార్దన్‌రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

తిరుమలగిరి నవంబర్ 4 : గ్రామాల అభివృద్ధికి నిరంతరం కుషిచేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని తాటిపాముల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మార్కెట్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి మద్దతు ధర క్వింటాకు రూ. 7251 పొందాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ,సీసీఐ తిరుమలగిరి ఇంచార్జి బైలాల్ గిరిష్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం

-మాజీ జడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న సైదిరెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 4: రైతులకు గిట్టు బాటు ధరను కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ మాజీసభ్యుడు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ధాన్యం వ్యాపారులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగొలుపై మంత్రులు ఎలాంటి సమీక్షలు నిర్వహించకపోవడం దురదుష్టకరమన్నారు. ప్రభుత్వం సన్నరకాలతోపాటు, దొడ్డు ధాన్యానికి రూ.500బోనస్ కల్పించాలన్నారు. ధాన్యంలో 17శాతం తేమ ఉన్న కొనుగొలు చేయాలన్నారు. రైతుభరోసా, రెండు లక్షల రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం రైతులను మోసంచేసిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, సైదేశ్వర్ రావు, నాయకులు అలీ, సతీష్, నాగేశ్వర్‌రావు , పరశురాం , ముస్సీర్, ఇబ్రహీం , పాపారావు , మహమ్మద్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి,అక్టోబర్ 4 : అక్రమంగా నిల్వ ఉంచిన 6క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. మండలంలోని రాయినీగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన హుజూర్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్లు గుంజ వెంకన్న, గుంజ వీరబాబులపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళల ఘర్షణ కేసు నమోదు

నేరేడుచర్ల, నవంబర్ 4: అక్రమ సంబంధం నేపంతో ఇరువురు మహిళలు సోమవారం ఘర్షణకు దిగారు. నేరేడుచర్ల పోలీసులు విచారణ చేపట్టారు. ఎస్సై రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన తంతెనపల్లి రవీందర్, నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సిరికొండ శ్రీలక్ష్మిలు కలిసి మినరల్ ఆర్వో ప్లాంట్ నిర్వహిస్తున్నారు. అయితే వీరి మధ్య అక్రమ సంబంధం ఉందనే నేపంతో రవీందర్ భార్య, కుటుంబ సభ్యులు నేరేడుచర్ల రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న శ్రీలక్ష్మిపై దాడి చేశారు. దీంతో శ్రీలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రవీందర్ కుటుంభ సభ్యులు కూడా శ్రీలక్ష్మి మా మీద దాడి చేసిందని ఫిర్యాదు చేశారు. ఇరువురు మహిళలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, నవంబర్ 4 : ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 58 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీడబ్ల్యూఓ నరసింహ రావు, శంకర్, లత పాల్గొన్నారు.

సాయి మందిరానికి విగ్రహాల బహూకరణ


పంచలోహ దేవతా విగ్రహాల బహుకరణ

నడిగూడెం, నవంబరు 4: నడిగూడెం సాయిబాబా మందిరానికి పంచలోహ వినాయకుడు, దత్తాత్రేయ విగ్రహాలను గ్రామానికి చెందిన బుస్సా మహేష్, సులోచనల కుమార్తె దివ్యశ్రీ సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మందిర పూజారి రాజశేఖర్‌శర్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. విగ్రహాలు అందజేసిన దాతను సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎంవీ రామారావు, కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాసరావు, ఉపేందర్, అప్పారావు, బాలాజీ నాయర్, చిల్లంచర్ల సత్యనారాయణ, ఉషా రాణి, విజయ పాల్గొన్నారు.

ఆలయం వార్షికోత్సవ వేడుకలు

నడిగూడెం : నడిగూడెంలోని షిర్డి సాయి బాబా ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవం సందర్భంగా 24 గంటల పాటు అఖండ సాయి నామ సంకీర్తన నిర్వహించారు.సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎంవీ రమణారావు వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు మహేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడటౌన్, నవంబరు 4: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎంఈవో సలీంషరీఫ్ అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యుతమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుతో కలిసి విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు అక్షయ్, సాదిక్, హరీష్‌కుమార్, .ప్రవళిక, విగ్నేశ్వరచారిలు, గోల్డ్‌మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు డి. మార్కండేయ, సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, బాల సాహిత్య పుస్తక కథా రచయిత, ఎం జానకిరామ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణం కోసం బీఆర్ఎస్ ఆందోళన

తుంగతుర్తి, నవంబర్ 4: తుంగతుర్తిలో నిలిచిపోయిన వంద పడకల ఆస్పత్రి పనులను వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి ఆస్పత్రి గేటు ముందు మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీతయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలమేరకు వంద పడకల ఆస్పత్రి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వహాయంలో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కృషితో రూ.45కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆస్పత్రి నిర్మాణనికి భూమి పూజ చేసి, నిర్మాణ పనులను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆస్పత్రిలో డాక్టర్లు, మందుల కొరతను నివారించాలని, డిజిటల్ ఎక్స్‌రే, అంబులెన్స్ సేవలు అందించాలని కోరారు. ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, గాజుల యాదగిరి, నాగయ్య, భిక్షం, నరేష్‌నాయక్, మాన్సింగ్, రాములు, శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తిలో ఆస్పత్రికోసం బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ

సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభం

పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్న సీసీఐ బీఎం

చింతలపాలెం, నవంబర్ 4: రైతులు తాము పండించిన పంటలను దళారుల చేతిలో అమ్ముకొని మోసపోవద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, గిట్టుబాటు ధరను పొందాలని సీసీఐ బ్రాంచి సీనియర్ కాటన్ పర్చేజ్ అధికారి దినేష్ టెలి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని భారతమ్మ కాటన్ మిల్లును రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ టెలి మాట్లాడుతూ పత్తిలో తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు సీసీఐ కేంద్రం నడుపుతారన్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలు ఎదురైతే రైతులు సీసీఐ బ్రాంచి కార్యాలయం ఫోన్ నెం, 0870–256077ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీధర్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతు సోదరులు, భారతమ్మ కాటన్ మిల్లు యజమాని కాకునూరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

నడిగూడెం, నవంబరు 4: వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉపేందర్ అన్నారు. సోమవారం స్థానిక కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తిత్వ వికాసంతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. విజయనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ ప్రచారం

తుంగతుర్తి, నవంబర్ 4: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటుతో వేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. సోమవారం తుంగతుర్తి గురుకుల పాఠశాలలో, వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో నర్సిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జంగయ్య మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటయ్య, మల్లెపాక రవీందర్, గోపయ్య, నాగయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన సీపీఐ పోరు

హుజూర్‌నగర్, నవంబర్4: పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ రాష్ట కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాములు మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పోరాడుతూ సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. వందేళ్ల వేడుక సందర్భంగా ఈనెల 9న హుజూర్‌నగర్ లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు కంబాల శ్రీను, వెంకటేశ్వర్లు, జడశ్రీను, మల్లేశ్వరి, శ్రీనివాస్, సత్యనారాయణ , రమేష్, కృష్ణ, పద్మ పాల్గొన్నారు.

మిరప తోటలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

మిరప తోటలను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

తుంగతుర్తి, నవంబర్ 4 : మండలపరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డులో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు సోమవారం మిరప తోటలను పరిశీలించారు. కేవీకే శాస్త్రవేత్త నరేష్ చీడపీడల నివారణ, సమగ్ర యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. యజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో డీహెచ్ఓ ప్రణీత, రైతులు పాల్గొన్నారు.

ఎస్వీఆర్ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

పెన్‌పహాడ్, నవంబర్ 4 : మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో ఎస్‌వీఆర్ ఫౌండేషన్ సంస్థ కార్యాలయాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రంజిత్‌రెడ్డి, అజిజున్సీలు ప్రారంభించారు. పొట్లపహాడ్ గ్రామానికి చెందిన యడవల్లి సంజీవరెడ్డి 15 ఏండ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా కుమారులు అఖిల్‌రెడ్డి తన తండ్రి పేర ఎస్వీర్ పౌండేషన్ సంస్థను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఫౌండేషన్ ద్వారా యువతీ యువకులకు క్రీడలు నిర్వహించడంతో, పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యాలయం ప్రారంభం సందర్భంగా వికలాంగుడు షేక్ రంజాన్‌కు 25కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సౌజన్య, యాదగిరి, సతీష్, సురేష్, శ్రవన్‌రెడ్డి, నాగయ్య, సుందర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

నేరుడుచర్ల, నవంబర్ 4 : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, విశ్రాంత గణిత అధ్యాపకుడు ముడుంబై రామానుజాచార్యుల మొదటి వర్ధంతి సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, ఆయన సతీమణి మంగతాయారు అందజేసిన నగదు బహుమతిని సోమవారం ఇంచార్జి ప్రిన్సిపల్ పి. వెంకటరమణ విద్యార్థులకు పంపిణీ చేశారు.

ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ, స్వాధీనం చేసుకున్న బైక్‌లు

సూర్యాపేటటౌన్, నవంబర్ 4 : ఖరీదైన బైకులను దొంగతనం చేస్తున్న 8మంది అంతరాష్ట్ర దొంగలను పట్టుకొని రూ 22లక్షల విలువైన 27బైక్‌లను స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కోదాడ పట్టణంలో ఖరీదైన బైక్‌లను గుర్తు తెలియని వ్యక్తులు వరుసగా దొంగిలిస్తుండడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. ఈ నెల 3న ఆదివారం సాయంత్రం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ ప్లై ఓవర్ వద్ద కోదాడ పట్టణ సీఐ రాము, సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలపై వస్తున్న ఐదుగురిని అనుమానస్పదంగా గుర్తించి, వీరిని అరెస్టు చేసి విచారించగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన బారి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన గుంజి రామాంజనేయులు, షేక్ కాసినపల్లి బాష, తమ్మిశెట్టి వెంకటేష్, గోపాలకృష్ణలుగా పేర్కొంటూ ఖరీదైన బైక్‌లు లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారు. సూర్యాపేట టౌన్, కోదాడ టౌన్, హుజూర్‌నగర్, మఠంపల్లి, కాచిగూడ, చైతన్యపురి, నరసరావుపేట, దామరచర్ల, రెంటచింతల, మాచర్ల, రాజుపాలెం, నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లలో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా మట్టపల్లి గ్రామంలో బైక్ మెకానిక్‌షాపు నిర్వహిస్తున్న నాగరాజు వద్ద మట్టపల్లి పక్కనే ఉన్న ఆంధ్రాకు చెందిన గుంజి రామాంజనేయులు, షేక్ కాసినపల్లి బాష, తమ్మిశెట్టి వెంకటేషలు బైక్‌లు రిపేరు చేయించుకునే వారు. నాగరాజు గతంలో కోదాడ పట్టణంలో దొంగలించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లను రామాంజనేయులు, బాషలకు అమ్మాడంతో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. బైక్ వైర్ కట్ చేసి బైక్ దొంగిలించడం నేర్చుకున్నారు. అప్పటి నుంచి వీరితో మరో నిందితుడు గోపాలకృష్ణ కలసి బైక్ దొంగతనాలు చేస్తున్నారు. నిందితుడు నాగరాజుపై గతంలో 5కేసులు ఉండగా నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ 22లక్షల విలువ చేసే 21బైక్‌లు రాయల్ ఎన్‌పీల్డ్ 6, యూనికార్న్ 7, పల్సర్ 5, హెచ్ఎఫ్ డీలక్స్ 2, హోండా షైన్ బైక్ 1లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు.

మునగాలలో ముగ్గురు బైక్ దొంగల అరెస్టు

మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలానికి చెందిన మెచ్చర్ల శ్రీను, అలుగుల తరుణ్, కొంక చిన్నులను మునగాల ఎస్ఐ ప్రవీణ్ తన సిబ్బందితో కలసి ముకుందాపురం బస్ స్టేజీ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేసే మెచ్చర్ల శ్రీను డబ్బులు సరిపోక పోవడంతో స్నేహితులు తరుణ్, చిన్నులతో కలసి ముకుందాపురం, కోదాడ ప్రాంతాల్లో బైక్‌ల దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. పార్కింగ్ చేసిన బైక్‌లు లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తూ అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసే వారన్నారు. నిందితుడు అలుగుల తరుణ్‌పై గతంలో ఖమ్మం జిల్లా మధిర, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో రెండు ద్విచక్ర వాహనాలు దొంగతనం కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితులు ముకుందాపురం గ్రామంలో పల్సర్ బైక్, కోదాడ పట్టణంలో 3బైక్స్, పెనుములూరులో 1, విజయవాడ 5వటౌన్‌లో 1బైక్ దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వారి నుంచి రూ 3.1లక్షల విలువైన 5 పల్సర్ బైక్‌లు, ఒక హోండాప్యాషన్ బైక్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు పరిశోధనలో ఉత్తమంగా రాణించిన మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్,స్టేషన్ సిబ్బంది, కోదాడ టౌన్ పీఎస్ టెక్నికల్ సిబ్బందికి రివార్డులు ఇచ్చారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఒగ్గు దేవయ్య

పెన్‌పహాడ్, నవంబర్ 4: తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఒగ్గు దేవయ్యను నియమిస్తూ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాషపంగు సత్యం సోమవారం మండలకేంద్రంలో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ మాదిగల హక్కులకోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి సైదలు, ఒగ్గు వెంకన్న, కత్తి రవిందర్, ఉపేందర్, మామిడి రాములు, మీసాల రాములు, మామిడి నాగరాజు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : నెమ్మాది

చివ్వెంల, నవంబర్ 4: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చివ్వెంలలో నిర్వహించిన పార్టీ 8 వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగానే ప్రారంభించిందన్నారు. పలుచోట్ల నేటికీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, ఏసోబు, వెంకన్న, రవి,రాంచరణ్ ఉన్నారు.

ఆలయాల్లో కార్తిక మాస సందడి


పిల్లలమర్రి శివాలయంలో భక్తుల సందడి

సూర్యాపేట రూరల్, నవంబర్ 4 : కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా పిల్లలమర్రి శివాలయాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకొన్నారు. శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి. భక్తులు భారీగా తరలివస్తుండటంతో రద్దీ నెలకొంది. రుద్రాభిషేకాలు, బిల్వార్చనల అనంతరం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తెల్లవారుజామున నుంచే మహిళ భక్తులు కార్తిక దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు సంతోష్‌శర్మ పండ్లతో స్వామివారిని అందంగా అలంకరించారు.

మేళ్లచెర్వు: స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస తొలి సోమవార పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు. రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మలు స్వామివారిని విశేషంగా అలంకరించారు.

నేరేడుచర్లతత: నేరేడుచర్ల మండలంలోని శివాలయాలు శివనామ స్మరణాలతో మార్మోగాయి. మండలంలోని సోమప్ప సోమేశ్వర ఆలయం, దిర్శించర్లలోని శివాలయం, పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో ఇరువంటి శ్రీనివాస శాస్త్రీ, పణికుమార్ శర్మ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో పంచామృతాలతో రుద్రాభిషేకాలు, అభిషేకాలు నిర్వహించారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని శ్రీ పార్వతి భీమలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసపూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈవో కొండారెడ్డి , అర్చకులున్నారు.

పంట రుణాలు అందించాలి : చైర్మన్


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి.

సూర్యాపేటటౌన్, నవంబర్ 4: పంటరుణాలు, దీర్ఘకాలిక రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు డివిజన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ రైతులకు త్వరగా రుణాలందించాలని బ్యాంకు, పీఏసీఎస్ సిబ్బందికి సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైతులందరికి పంట రుణాలు, దీర్ఘ కాలిక రుణాలను, గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు అందించాలన్నారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్న స్కీములను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్‌లు ఎ.శ్రవణ్‌కుమార్, గుడిపాటి సైదులు, కొండ సైదయ్య, బ్యాంకు సీఈఓ శంకర్‌రావు, జేఆర్ఓ ఎస్.డి.మైకేల్ బోస్, సూర్యాపేట జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, డీజీఎం ఉపేందర్‌రావు, బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TC పోయినది
నా పేరు కారింగు నరేష్ S/o.యాదయ్య, గ్రామం:బుడమర్లపల్లి, మండలం: కనగల్లు, నల్లగొండ జిల్లా. నేను మా గ్రామం బుడమర్లపల్లి నుడి కనగల్లుకు వెలుతుండగా నా యొక్క బ్యాగు జారి మిస్సయిపోయింది. ఆ బ్యాగులో నా యొక్క PG TC పోయింది. ఎవరికైన దొరికి ఉంటే నాకు ఇవ్వగలరు. సెల్ నెం.9951954856.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638